విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మంగళ గిరి : వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళగిరి ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయం వద్ద నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత భారీ ర్యాలీగా బయలుదేరి మంగళగిరి పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం మంగళగిరి కొత్త బస్టాండ్ వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి 12 కేజీల కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ మునగాల భాగ్యలక్ష్మి, గుంటూరు జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, గ్రామ సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్ హాజరయ్యారు. ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఇందిరా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ అభివృద్ధి బాటలో నడిపిస్తూ అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దానబోయిన వెంకటేశ్వరరావు, కంభంపాటి క్రాంతి కుమార్, దాసరి వీరయ్య, తోడేటి జాన్సన్, నూతలపాటి శేషగిరిరావు, షేక్ సుభాని, బాణావత్ వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి : వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో దొంతి రెడ్డి అంజిరెడ్డి భవన్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా వైసీపీ జెండాను పట్టణ గౌరవ అధ్యక్షులు కేళి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కె.మహాలక్ష్మి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎండీ గోరె బాబు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యు.కళ్యాణ్, మండ్రు మనోహర్, నాని, ఎలీషా, బాల కోటయ్య, మాజీ ఎంపీటీసీ గోగుల శ్రీను, శ్రీనివాసరాజు, అంజిబాబు, ఎండీ సర్దార్, మరియన్న తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ : నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ఆదివారం వైఎస్సార్‌సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. రావి చెట్టు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోకల సరోజిని, వైసీపీ నాయకులు ఉండవల్లి నరసింహారావు, షేక్ మైనుద్దీన్, ఎండీ జడ్జిస్ చందు రెడ్డి. ఆనంద్, చంటి, నూతక్కి శ్రీను పాల్గొన్నారు.

ఫిరంగిపురం: మండల కేంద్రమైన ఫిరంగిపురం వైఎస్సార్ సిపి 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని జెండా విష్కరణ చేసి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి కూడ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వైకాపా నాయకులతో రానున్న ఎన్నికల దృష్ట్యా చర్చించారు. ఐక్య పోరాటంతో జగనన్నను ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకునిపై ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ, వైస్ ఎంపిపి గుమ్మడి చంద్రం, మార్పుల శివరామిరెడ్డి, జేమ్స్, మరియ బాబు, అంజిరెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, మున్నంగి సుధాకర్‌రెడ్డి, కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, ఎండ్రెడ్డి యల్లారెడ్డి, సర్పంచ్‌లు మేడా బాబు, మెల్కియా, ఆనంద్, రంజన్‌బాబు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సందిప్ మరింత సేవలందించాలి

విశాలాంధ్ర-గుంటూరు : సందీప్ తొలి నుంచి సేవా దృక్పథం కలిగిన వ్యక్తి అని, న్యాయవాదిగా కూడా ఆయన తన సేవలను మరింత విస్తృత పరచాలని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు ఆకాంక్షించారు. స్థానిక అరండల్‌పేటలోని న్యాయవాది తోడేటి సందీప్ కార్యాలయాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. సందీప్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందించడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. గుంటూరు నగర ప్రజలకు న్యాయ సేవలను అందించే విష యంలో సేవా దృక్పథం కలిగి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఉస్మాన్, ఉడా మాజీ చైర్మన్ వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు సీడీ భగవాన్, సాగర్, నారదాసు వీరమనేంద్ర, షేక్ జిలాని, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కట్ట జోహార్ బాబు, తూర్పు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ మీర్ అలీ, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు మొహమ్మద్, నగర ఉపాధ్యక్షులు సయ్యద్ జాని గోల్డ్, ప్రధాన కార్యదర్శి మల్లేల మోషే, ప్రెసిడెంట్ షేక్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిని వెంటనే వేయాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : అడుగుకు ఓ గుంత... గజానికి ఓ గొయ్యి... తెనాలి విజయవాడ ప్రధాన రహదారిపై వాహనాలు తిరగలేని పరిస్థితి నెలకొందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత అన్నారు. మండల పరిధిలోని తుమ్మపూడి అడ్డరోడ్ నుంచి రేవేంద్రపాడు చిన్న వంతెన వరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. దెబ్బతిన్న రోడ్లను కొత్త రోడ్డు వేయకుండా తాత్కాలికంగా గుంతలు పూడ్చడాన్ని వ్యతిరేకిస్తూ తుమ్మపూడి అడ్డరోడ్డు దగ్గర నుంచి రెవేంద్రపాడు చిన్న వంతెన వరకు పాదయాత్ర చేస్తూ నిరసన తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ప్రధాన కార్యదర్శి తాళ్ళ అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై అసత్య ప్రచారాలు నమ్మొద్దు: నాదెండ్ల

విశాలాంధ్ర-మంగళగిరి : కాపు సోదరులు, బీసీలు పవన్ కళ్యాణ్‌పై జరుగుతున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కోరారు. గత ఎన్నికల్లోనే జరిగిన కుట్రపూరిత ప్రచారాన్ని నమ్మి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని విశ్వసించలేదు.. ఇప్పుడు కూడా ఏడాదికి రూ.600 కోట్లు ఖర్చు చేసి పేటీఎం బ్యాచ్‌ని పెట్టి మరీ సోషల్ మీడియా ద్వారా ప్రజల మనసు మార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రయత్నాలను కాపు సోదరులు గుర్తించాలని కోరారు. ఆదివారం మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కాపు సంక్షేమ సేన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పాలనలో రాష్ట్రానికి మంచి పరిపాలన తీసుకురావాలని, ప్రజల కోసం ప్రతి రోజూ రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్న నాయకుడిపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ జనసేన పార్టీని కించపర్చే విధంగా చేస్తున్న ప్రయత్నాలను నమ్మవద్దని అన్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచించండి. వైసీపీ కుట్రలు కుయుక్తులను కాపు, బీసీ సోదరులు తిప్పికొట్టాలన్నారు. జగన్ రెడ్డిని ఇంటికి పంపండి సొంతడబ్బు పేదలకు పంచి పెడుతున్న వ్యక్తి పవన్ కళ్యాణ్‌ని గెలిపించండి. సంక్షేమం పేరిట ప్రచారం చేసుకుంటున్న ఈ ప్రభుత్వం క్షేత్ర స్థాయికి ఆ సంక్షేమ ఫలాలు చేరకుండా చేస్తోంది. ప్రభుత్వంలో గతం నుంచి అమలు చేస్తున్న అన్ని పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా వర్తింప చేసే విధంగా పవన్ ఆలోచన చేస్తున్నారు. కాపు సామాజికవర్గం సమస్యల పరిష్కారానికి పెద్దలు హరిరామ జోగయ్య ఈ వయసులోనూ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

విలక్షణ కవి 'కొణతం నాగేశ్వరరావు'

విశాలాంధ్ర-గుంటూరు : చందో బద్ధంగా పాట, పద్య రచనలు చేయటంలో విలక్షణ కవిగా కొణతం నాగేశ్వరరావు కీర్తి గడించారని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ గుజర్లమూడి కృపాచారి అన్నారు. స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయం కొరటాల సమావేశ మందిరంలో జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, సాహితీ కళారత్న కొణతం నాగేశ్వరరావు రచించిన 'గీత రచనాదీపిక' గ్రంథావిష్కరణ గావించి మేళం బాబురావుకు తొలి గ్రంథాన్ని అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య కృపాచారి మాట్లాడుతూ జానపద గేయాలలో ఉన్న అప్రయుత్న, ఆసు, కవితా ధారలు అనే మూల సూత్రాన్ని పట్టుకొని రచయిత నాగేశ్వరరావు విశ్లేషణాత్మకంగా సాహిత్యం మీద ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరూ అందిపుచ్చుకునేట్లుగా గ్రంథస్తం చేశాడని కొనియాడారు. డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గీత రచనా దీపికలో భావి కీర్తనకారులకు, గేయ రచయితలకు కావలసిన సంగీత, సాహిత్య, స్వర, తాళ, లయాత్మక దిక్సూచిగా ఉన్నదని ఆ కోవలో గ్రంథ రచన చేసిన తొలి రచయిత నాగేశ్వరరావు అని ప్రశంసించారు. సభకు అధ్యక్షత వహించిన సారస్వత కళానిధి డాక్టర్ వెలుగోలు నాగరాజ్యలక్ష్మి మాట్లాడుతూ గేయ రచనలలో మెళకువలు, చందస్సు, రాగాలాపన తదితర అంశాలతో గొప్ప గ్రంథంగా గీత రచన దీపికను వ్రాశారని కొనియాడారు. నాటక ప్రయోక్త తుర్లపాటి రాధాకృష్ణమూర్తి, జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు కేజే రమేష్ గ్రంథ సమీక్ష గావించారు. జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని సభా కార్యక్రమాన్ని నిర్వహించగా సాహితీవేత్తలు బి.వేదయ్య, ఎంపీ జాను కవి, బొమ్ము ఉమామహేశ్వర రెడ్డి, రావి రంగారావు, కందిమళ్ళ శివప్రసాద్, తాటికోల పద్మావతి, మాధవి, పింగళి భాగ్యలక్ష్మి, యక్కంటి పద్మావతి, ఈఊరి వెంకటరెడ్డి, గోవిందయ్య, జి.మల్లికార్జునుడు, డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి 'డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ'

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు భాషోద్యమ నాయకుడిగా, రచయితగా, పరిశోధకుడిగా, కవిగా, బాల సాహిత్యకారుడిగా, వ్యాకరణ భాష్యకారుడుగా ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ బహుముఖ ప్రజ్ఞాశాలి అని రాష్ట్ర మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీ పద్మావతి కళ్యాణ వేదికపై ఎన్జీరంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ వ్రాసిన 'మట్టి బండి' గ్రంథావిష్కరణ సభ సాహిత్య ప్రముఖుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వికాస్ విద్యాసంస్థల అధినేత పీవీ శంకరరావు సభకు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ రైతాంగ నాయకుడు ఆచార్య రంగ అనుయాయుడిగా డాక్టర్ జక్కంపూడి సీతారామారావు సహకారంతో డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ తనలోని భావుకత్వాన్ని, ఆవేదనను, మట్టి బండి పుస్తకం ద్వారా చాటిచెప్పాడని కొనియాడారు. సాహితీ భీష్మాచార్యుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ భూమిపుత్రుల కష్టాల కడగళ్లను, వారి దుర్భర జీవితాన్ని మట్టిబండి దీర్ఘ కవిత ద్వారా డాక్టర్ నాగ భైరవ కళ్ళకు కట్టినట్టు వర్ణించాడని ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ జక్కంపూడి సీతారామారావు ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ తరపున 'భాషావిభూషణ' బిరుదుతో పాటు సువర్ణ హస్త భూషణం, నూతన వస్త్రాలు ఆహుతుల సమక్షంలో అందజేశారు. డాక్టర్ పెళ్లూరు సునీల్ గ్రంథ సమీక్ష చేశారు. డాక్టర్ వెనిశెట్టి సింగారావు సభా కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో వీజీఎస్ పబ్లికేషన్స్ సీరం రామారావు, రవి పబ్లికేషన్స్ మక్కెన ఆంజనేయరావు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట

విశాలాంధ్ర-పొన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలలో ప్రథమ స్థానంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కితాబిచ్చారు. ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరములో అడుగిడిన సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. వైజాగ్‌లో ముఖ్యమంత్రి నిర్వహించిన ఇండస్ట్రియల్ సమ్మిట్ 2023లో పారిశ్రామికవేత్తలతో 650 ఒప్పందాలతో రూ.13 లక్షల కోట్లు పైగా పెట్టుబడులు రాబట్టిన ఘనత భారతదేశంలో సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. తద్వారా రాష్ట్రంలోని ఆరు లక్షల మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధితో పాటు, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దీనివల్ల ఆంధ్ర రాష్ట్రం దిశ దశ మారుతుందని అనటంలో సందేహం లేదన్నారు. ప్రజల స్థితిగతులను మార్పు తీసుకురావడానికి ఆయన చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ కౌన్సిలర్లు, స్టేట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

జగన్ పదేళ్ల కష్టం వల్లే అధికారంలోకి వైసీపీ

విశాలాంధ్ర-తుళ్ళూరు : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పదేళ్ల కష్టమే వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకువచ్చిందని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఆదివారం తుళ్లూరు మండల కేంద్రంలోని తులసీ థియేటర్ వద్ద వైఎస్సార్‌సీపీ నేత నాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరగగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీదేవి హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాజకీయ పార్టీ ఎలా ఉండాలో దేశంలో అన్ని పార్టీలకు చూపించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి వచ్చిన విజయం ప్రజా విజయంగా అభివర్ణించారు. రాష్ట్రంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా సీఎం జగన్ పరిపాలన చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయుడు నాగేశ్వరరావు, కాకర్ల నాగేశ్వరరావు, కొమ్మినేని విష్ణు, కంతేటి చినవెంకటేశ్వర్లు, బ్రహ్మనాయుడు, గాదె నాగేశ్వరరావు, గద్దె శ్రీను, షరీఫ్, రెహమాన్, జానీ, అడ్డగట్టం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ కళాకారుడు పినపాటికి సన్మానం

విశాలాంధ్ర-తెనాలి : మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలో జరుగుతున్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శనివారం, ఆదివారం ఎన్టీఆర్ వ్యక్తిత్వంపై, నటించిన సినిమాలపై, ఆయన రాజకీయ జీవితంపై జరిగే చర్చా కార్యక్రమం ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రముఖ కళాకారుడు పినపాటి రవికుమార్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. వక్తలు కల్వబాపూజీ, శ్రీతాళ్లూరి రాజేంద్రప్రసాద్ ఎన్టీఆర్ తయారుచేసిన నాయకులు అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, మాదల కోటేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, వీరమాచనేని వెంకటేశ్వరరావు, కంచర్ల ఏడుకొండలు, దేవిశెట్టి భాస్కర్, వీరమాచనేని రమణబాబు, కంచర్ల నాగభూషణం, వెనిగళ్ల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఈ ఐదేళ్లలోనే ఎక్కువ అప్పులు: జస్టిస్

విశాలాంధ్ర-గుంటూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 60 సంవత్సరాలలో చేసిన అప్పులు కన్నా ఎక్కువగా గత ఐదు సంవత్సరాలలో చేసాయని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ విమర్శించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన గుంటూరులోని ఒక హోటల్‌లో ఆదివారం రాజ్యాంగ వ్యవస్థలు-పరిరక్షణపై సభ జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ చట్టసభలలో ఎలాంటి చర్చ జరగకుండానే మూజువాణి ఓటింగ్‌తో చట్టాలు రూపొందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ దామాషా ఎన్నికల పద్ధతి అమలు చేస్తేనే ధన రాజకీయాలు అంతమౌతాయని, ఎన్నికలలో కులం, మతం ప్రభావాలు తగ్గుతాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమౌతుందన్నారు. విద్వేష రాజకీయాలు, విభజన రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఫెడరల్ స్ఫూర్తిని తగ్గిస్తూ అధ్యక్ష తరహా పాలన వైపు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డీఏఆర్ సుబ్రహ్మణ్యం, బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, మానవతా చైర్మన్ రమేష్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, వీఆర్వో సంస్థ సెక్రటరి వేళ్లంగిని, అడ్వకేట్స్ నర్రా శ్రీనివాసులు, రజనీ, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, జన విజ్ఞాన వేదిక నేత కోట వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణతో ఎదిగిన పార్టీ వైసీపీ

విశాలాంధ్ర-గుంటూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఉద్యమంలా మొదలైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం అశేష ప్రజల ఆదరాభిమానాలతో... పోరాట పటిమతో... ఎదిగి, బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా ఒదిగిందని శాసనమండలి సభ్యులు, పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యేలు మద్దాళి గిరి, మహ్మద్ ముస్తఫా, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము పార్టీ జెండా ఎగురవేశారు. ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక గాంధీ నగర్‌లోని హ్యాపీ హాస్పిటల్‌లో ఫ్లూ డ్రైవ్‌ను నాలుగు వారాలు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ ఎండీ డాక్టర్ పవని ప్రియాంక తెలిపారు. ఆరు నెలల పిల్లల నుంచి 70 సంవత్సరాల వృద్ధులు ఫ్లూ వాక్సిన్ తీసుకోవాలని, వాక్సిన్ ధర రూ.2200 ఉండగా తాము రూ.1100 ధరకే సేవామార్గంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ ఫ్లూ లక్షణాలు దగ్గు, జలుబు, గొంతువాపు తదితర లక్షణాలతో ప్రాణాంతకంగా మారుతుందన్నారు. వాక్సిన్‌ను తీసుకోవడం వలన ఫ్లూను అరికట్టవచ్చని అన్నారు.

రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని యర్రగుంట్లపాడులో ఆదివారం గడప గడపకు తిరిగి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి తెలియజేసి ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తున్న మహా నాయకుడని కొనియాడారు. అన్ని పథకాలను అమలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి సహకరించాలని కోరారు. గడప గడపలో కార్యక్రమంలో అనారోగ్యంతో మంచం పట్టిన గ్రామానికి చెందిన కోటేశ్వరావు అనే వ్యక్తిని పలకరించి తక్షణమే రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించి పేద ప్రజల కోసమే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం ప్రణాళికను రూపొందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ, మండల వైకాపా నాయకులు మార్పుల శివరామిరెడ్డి, మున్నంగి సుధాకర్‌రెడ్డి, మరియబాబు, షేక్.సుభానీ, షేక్.ఖాజావలి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, ప్రసాదు, సుభానీ, తహశీల్దార్ పద్మనాభుడు, హౌసింగ్ ఎఇ. శ్రీనివాస్, విద్యుత్ ఎఇ. డి.పుల్లారెడ్డి, మండల సమాఖ్య ఎపియం సుజాత, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యతో పాటు సంస్కారాన్ని నేర్పించే పాఠశాల శ్రీ సరస్వతి శిశు మందిర్

విశాలాంధ్ర-తెనాలి : విద్యతోపాటు సంస్కారాన్ని నేర్పించే పాఠశాల శ్రీ సరస్వతి శిశు మందిర్ అని తెనాలి ఎంఈఓ మేకల లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక సుల్తానాబాద్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 11వ వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. పాఠశాల సమితి అధ్యక్షులు డాక్టర్ సామల లక్ష్మణ బాబు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ మేకల లక్ష్మీనారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేవలం తెనాలిలోనే కాకుండా భారత దేశవ్యాప్తంగా వేలాది సరస్వతీ శిశు మందిర్లలో లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. నేటి సమాజ వికాసానికి ఇటువంటి పాఠశాలలు ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెనాలి పాఠశాలకు వెన్నుదన్నుగా నిలిచిన కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యంను అభినందించారు. మధ్యతరగతి వారికి అందుబాటు ఫీజులతో ఉత్తమ విద్యా బోధనతో నిర్వహించబడుతున్న ఈ పాఠశాలను పరిసరాలలోని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు లక్ష్మణ బాబు పిలుపునిచ్చారు. కొత్త సుబ్రమణ్యం మాట్లాడుతూ క్రమశిక్షణ, ఉత్తమ సంస్కారం, వినయ విధేయతలు దేశభక్తి తదితర అంశాలలో ప్రత్యేక శిక్షణ ద్వారా ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతున్న పాఠశాల అని మాతాజీలను అభినందించారు ఈ పాఠశాల ప్లస్ టు స్థాయి వరకు విస్తరించాలని, తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర కుమార్ వందన సమర్పణ చేశారు.

నార్ల ఆడిటోరియం అందుబాటులోకి తేవాలి

విశాలాంధ్ర-గుంటూరు : నగర నడిబొడ్డున స్థానిక బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయం పక్కన సుమారుగా 23 సంవత్సరాల క్రితం (1999) శంకుస్థాపన చేసి ప్రారంభించిన నార్ల ఆడిటోరియం నేటికీ పూర్తికాని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీగా నార్ల ఆడిటోరియాన్ని సత్వరమే పూర్తి చేసి గుంటూరు నగర ప్రజానీకానికి అందుబాటులోకి తేవాలని స్థానిక ప్రజలతో సంతకాల సేకరణ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, కమిటీ సభ్యులు ఆకిటీ అరుణ్ కుమార్, సమితి సభ్యులు రామచంద్రుడు, ధూపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కొలనుకొండ ఘటనపై తహశీల్దార్ వివరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : కొలనుకొండ గ్రామంలో 22 సర్వే నెంబర్ ఇరిగే షన్ ఛానల్ పోరంబోకు స్థలాన్ని శివలింగాన్ని తీసుకువచ్చి కొంత మంది ఆక్రమణ చేయాలనీ చూస్తున్నారని అది చాలా తప్పని తాడేపల్లి తహ శీల్దార్ ఎం.నాగిరెడ్డి అన్నారు. శివ లింగాలు ఉన్నాయని చెప్పి విలువైన స్థలాన్ని అక్రమణ చేయాలని చూస్తున్నారన్నారు. శివస్వామీజీ అలా చేయటం సరికాదని వందల ఏళ్ల నాటి శివలింగం అక్కడ ఉందనేది పూర్తిగా అవాస్తవమని అబద్ధ ప్రచారం చేస్తున్నారని అన్నారు. విలువైన భూమి కాబట్టే ఆక్రమణ చేయాలనే ఉద్దేశ్యంతోనే మతం పేరు చెబుతు న్నారని ఇరిగేషన్ భూమిని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఆక్ర మించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సుచరితను కలిసిన ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : పత్తిపాడు శాసనసభ్యురాలు, మాజీ హోం మంత్రి మేకతోటి సుచరితను ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, జిల్లా కార్యదర్శి మద్దిరాల వెంకటేశ్వరావులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లు అందజేసి అభినందనలు తెలియజేశారు. గేరా మోహనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్య బోధనకు ఆటంకంగా ఉన్న వివిధ రకాల యాప్‌ల భారాన్ని తగ్గించాలని, అదేవిధంగా అధికారులు పాఠశాల సందర్శన సందర్భంగా సస్పెండ్లు, షోకాజ్ నోటీసులు, ఛార్జి మెమోలు, మెమోలు అందజేస్తూ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం తగదని అన్నారు. అధికారులు పాఠశాల సందర్శన సందర్భంగా సరైన సూచనలు, సలహాలు అందజేసి విద్యాభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయాలన్నీ విద్యాశాఖ మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పినట్లు నాయకులు తెలిపారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ డొక్కా

విశాలాంధ్ర-గుంటూరు : స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక కొరిటెపాడు మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్సీ, వైసీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాకులు జొన్నలగడ్డ రాజమోహన్, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్, వక్ఫ్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని, ట్రస్ట్ సెక్రటరీ సుజాత, బిక్కు నాయక్, అంజి, లేఖత్ అలీ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకి నివాళి

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక కొత్తపేటలో గల జనసేన పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు, అభిమానులు పొట్టి శ్రీరాములు నివాళులర్పించడానికి కోలాహలంగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ బండారు రవికాంత్ మాట్లాడుతూ ఇప్పటంలో జరిగిన 9వ ఆవిర్భావ సభకు అప్పటి ముఖ్యమంత్రి మోదరం సంజీవ్ పేరు పెట్టడం ఎంతో గొప్ప విషయమని, కులాలకు, మతాలకు అతీతంగా కార్యక్రమాలను నిర్వహించడం జనసేనకే సాధ్యమన్నారు. జిల్లా కార్యదర్శి గుంటూరు కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 14న మచిలీపట్నంలో జనసేన 10 ఆవిర్భావ సభకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టడం గొప్ప విషయమని అన్నారు. మైనార్టీ నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ, ఇస్మాయిల్ బేగ్, చదలవాడ వేణుమాధవ్, పెరికల రాంబాబు, దివ్వెల మధుబాబు, వెంకయ్య నాయుడు, అమ్మిశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

General Notice

IN THE COURT OF THE HON'BLE
1ST ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
Creditor I.P.No:10/2023

Between:
Myneni Govinda Rao, S/o. Prakasa Rao, R/o. Budampadu (Vil), Guntur (Rural Md&Dist.), - Petitioner

And

1)**Narasani Subba Rao,** S/o. Venkaiah, R/o.Door No:63-5-727,5/3 Lane Balaji Nagar, Old Guntur, Guntur.. 2) **Andugula Supriya,** D/o. Chandraiah, R/o. Door No: 59-6-920,7th lane Vinobha Nagar, Nindhivelugu Road, Old Guntur, Guntur, 3) **The Official Receiver,** Dist. Court Complex, Guntur.

- Respondents

పై నెంబరు ఐ.పిలోని పిటీషనరు, 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేసి మరియు **ఆర్-1** అయిన నారసాని సుబ్బారావు గారు **ఆర్-2** పేరుతో **ది:30-01-2023**న వ్రాసిన సేల్ డీడ్ నెం: **1091/2023** యస్. ఆర్.ఓ. గుంటూరు దస్తావేజును రద్దు పరచి, దస్తావేజు తాలూకా ఆస్తిని **ఆర్-3** వారి కోర్టులో వేలం వేసి తన బాకీ ఇప్పించవలసినదిగా కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ పై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు ఉన్నను తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము **ది:17-03-2023**కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం.10-30ని.**లకు ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపు కోనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మాణించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:17-03-2023

కోమటినేని శ్రీనివాస రావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9912345699.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్, ఆనంద పేట 8వలైను, డోర్. నెం:17-17-5 కాపురస్తుడు **మొహమ్మద్ అబ్దుల్ మునీర్, S/o. మొహమ్మద్ అబ్దుల్ రవూఫ్** గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయున దేమనగా, నా క్లయింటు ప్రెసిడెంట్‌గా ఉన్న" జువేరియా ఎడ్యుకేషనల్ సొసైటీ, గుంటూరు" పేరుతో **ది:02-03-2007**న గిఫ్ట్ శెటిల్ మెంటు దస్తావేజు నెం: **741/2007** రుగా యస్ ఆర్.ఓ. ఫిరంగిపురం ద్వారా గిఫ్ట్ శెటిల్‌మెంటు పొందిన స్థిరాస్తి దస్తావేజు తాలుకు ఆస్తి అనగా, గుంటూరు డి., ఫిరంగిపురం సబ్.డి.,అమీనాబాదు గ్రామము **డి.నెం:476** బాపతు **య.2- 00**సెంట్లు భూమి మరియు **ది:13-03-2007**న దస్తావేజు **నెం:869/2007** యస్.ఆర్.ఓ.ఫిరంగిపురంలో రిజిస్టరు కాబడిన అమీనాబాదు గ్రామ డి. నెంబర్లు **472/బి & 477/1** వెరశి **య0-26** సెంట్లు భూములకు చెందిన ఆస్తుల యొక్క ఒరిజినల్ దస్తావేజు నెంబర్లు **741/2007 & 869/2007** యస్.ఆర్.ఓ. ఫిరంగిపురం తీసుకొని **ది: 19- 02-2023**న ఆర్.టి.ఓ. ఆఫీసు గుంటూరు వద్ద పని నిమిత్తము వెళ్ళి అక్కడ నుండి తిరిగి ఇంటికి ఆటోలో వచ్చుక్రమంలో ఆర్.టి.ఓ.ఆఫీసు గుంటూరు ఏరియాలో పై ఒరిజినల్ దస్తావేజులు కలిగిన బ్యాగ్ పోయినది. ఆ చుట్టుపక్కల ఎంత వెతికిన దొరకలేదు. కావున సదరు దస్తావేజు గల బ్యాగ్ ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుకాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుటమైనది.

S.Kalesha, Advocate,
Nagarampalem, Guntur.
Cell: 9963675078

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అమ్మవారి సేవలో టీడీపీ ఇన్‌చార్జ్

విశాలాంధ్ర-దుర్గి : మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం శ్రీనిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి జాతరను పురస్కరించుకుని ఆయన పార్టీ నాయకులతో కలిసి దేవస్థానం వద్దకు విచ్చేశారు. ఆయనకు మణి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయనను వినుకొండ గ్రూప్ దేవాలయాల అధికారి హనుమంతరావు శాలువాతో సన్మానించారు.

ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గురజాల : మచిలీపట్నంలో జరగబోయే జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయా లని జనసేన పార్టీ జిల్లా కార్య దర్శి కటికం అంకారావు కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వారహిపై ప్రజాక్షేత్రంలోకి ఎప్పుడు రానున్నారో, రానున్న రోజుల్లో పార్టీని ప్రజలలోకి ఏవిధంగా తీసుకెళ్తారో, ప్రభుత్వం చేస్తున్న అవినీతి గురుంచి అనేక అంశాల విషయమై పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రస్తావిస్తారని తెలిపారు. అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకోవడం తథ్యమని ఆయన అన్నారు. పల్నాడు వ్యాప్తంగా ఉన్న జనసైనికులు, అభిమానులు, పార్టీ మద్దతుదారులు అందరూ సభకి విచ్చేసి జయప్రదం చేయాలని అంకారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల ఖాసీంసైదా, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, మణి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పాటిబండ్ల గ్రామానికి చెందిన రేవతి షేక్ షీలార్ మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువు నిమిత్తం దీర్ఘ వ్యాధితో బాధపడుతున్న వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ప్రముఖ న్యాయవాది మాగులూరి హరిబాబు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి పల్నాడు గుంటూరు జిల్లాలో హుసేన్ నగర్ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు మాగులూరి భాను ప్రకాష్ మాగులూరి ఫౌండేషన్ ఏర్పాటు చేసి కులం మతం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు కుంచనపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు భాగంగా మాగులూరి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొండవీటి ప్రసాద్, సుబ్బారావు, పాటిబండ్ల శివయ్య, మాగులూరి కృష్ణారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి : ఇంటర్ విద్యార్థులకు ముటుకూరు ఏఈఎల్‌సీ చర్చి పాస్టర్ రెవరెండ్ పేరుపోగు ఏసురత్నం ఆధ్వర్యంలో సుమారు 20 మందికి, ఒక్కొక్కరికి పరీక్ష ప్యాడ్, రెండు పెన్నులు, ఒక పెన్సిల్, హాల్ టికెట్ పెట్టుకునే కవర్ ఒకటి మొత్తం ఐదు వస్తువులను ఆదివారం మండలంలోని ముటుకూరు గ్రామంలో ఏఈఎల్‌సీ చర్చిలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసురత్నం మాట్లాడుతూ విద్యార్థులందరూ పరీక్షలు బాగా రాయాలని, మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, చర్చి డెలిగేట్ మాచర్ల పెద్ద అచ్చయ్య, మాచర్ల సామేలు, పులిమేల వెంకయ్య, మాచర్ల దేవదానం, పులిమేల జక్రయ్య, కుక్కమూడి మరియదాసు పాల్గొన్నారు.

కుమ్మర శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంఘం నూతన కమిటీను రాష్ట్ర శాలివాహన సంఘం అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఫర్టిలైజర్ అసోసియేషన్ హాల్‌లో ఎన్నుకున్నారు. సభాధ్యక్షులుగా పల్నాడు జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు పారెళ్ల రమేష్ నిర్వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్ బాబు హాజరై మాట్లాడుతూ శాలివాహన సంఘీయులు అందరూ ఐక్యమత్యంతో ఉండి రాజకీయంగా ఎదగాలని కోరారు. రాష్ట్రంలో మన శాలివాహనులకు ఏమైనా సమస్యలు ఎదురైతే నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని ప్రమాణస్వీకారం చేయించి ఘనంగా సత్కరించారు. వినుకొండ నియోజకవర్గం శాలివాహన సంఘం నూతన అధ్యక్షులుగా గొట్టం గోవిందరాజులు , ప్రధాన కార్యదర్శిగా మద్దికుంట ఆదినారాయణ, కోశాధికారిగా పారెళ్ల లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి శాలివాహన సంఘీయులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేశారు.

అమ్మా... దీవెనలు అందించమ్మా..!

తిరునాళ్ళకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-దుర్గి : అమ్మా.. అడిగోప్పల అమ్మా.. నీ చల్లని దీవెనలు మా కుటుంబాలకు అందించమ్మా.. అంటూ భక్తులు అమ్మవారిని మనసారా వేడుకున్నారు. పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం అడిగోప్పల శివారు నిదానంపాడు అగ్రహారంలో వేం చేసియున్న మహా శక్తిపీఠం శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ(జాతర) మహోత్సవం దేవాదాయ ధర్మాదాయ శాఖా ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా శనివారం రాత్రికే చేరుకున్నారు. వేకువ జామునుంచే అమ్మవారి దర్శనం ప్రారంభమైంది. భక్తులు స్నానాలు ఆచరించి దేవస్థానం వారు ఏర్పాటు చేసిన క్యూలైన్లలో వెళ్లి పాలపొంగళ్లతో తయారు చేసిన నైవేద్యాలు అమ్మవారికి సమర్పించారు. సేవా సమితి సభ్యులు, దేవాదాయ శాఖ డిప్యుటేషన్ సిబ్బంది క్యూలైన్లలోని భక్తులకు మంచినీటి ప్యాకెట్లు అందించి, బారులు తీరిన భక్తులను ముందుకు పంపించగా ప్రశాంతంగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నరసింహబాబు క్యూలైన్లు వద్ద ఉన్న సిబ్బందిని ఎలెర్ట్ చేస్తూ ఆయన దగ్గరుండి వసతులను పర్యవేక్షించారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు అన్నదానం నిర్వహించారు. చందనాబ్రదర్స్ మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు 24 గంటలు మజ్జిగ పంపిణీ చేశారు. దుర్గి, అడిగోప్పల వాసవీ యూత్ భక్తులకు పులిహోర, ఉగ్గాని, కూలింగ్ వాటర్ పంపిణీ చేశారు. దుర్గి బస్టాండ్ సెంటర్లో జక్కా బాజీబాబు తిరునాళ్ళ భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి నలతగా ఉన్న భక్తులకు ప్రథమ చికిత్స అందించి ఉచితంగా మందులను అందజేశారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శకటం దేవస్థానం ఆవరణలో సిద్ధంగా ఉంచారు. ఆలయ అర్చకులు ఉదయం 5 గంటలకే అమ్మవారికి బిందె తీర్థంతో కుంకుమ దర్శనాలు ప్రారంభించారు. మధ్యాహ్నం 12 గంటలకు నక్షత్ర హారతి ఇచ్చారు. సాయంత్రం కోలాటాలు, భజనలు నడుమ అమ్మవారి పల్లకీ సేవ నిదానంపాడు మాఢ వీధుల్లో అంగరంగవైభవంగా జరిగింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడిగోప్పల, ఓబులేశునిపల్లె, నరమాలపాడు గ్రామాలకు చెందిన 33 విద్యుత్ దీపాలతో అలంకరించిన భారీ కుంకుమ బండ్లు రోడ్డు మార్గాన రాత్రికి దేవస్థానం వద్దకు చేరుకున్నాయి. దేవస్థానం ఆధ్వర్యంలో రాత్రికి భక్తుల సౌకర్యం గొప్ప పౌరాణిక నాటకం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానమును రంగులు వేయించి, విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందింది. భక్తుల సౌకర్యార్థం అమ్మవారి గుడి వరకు మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ డిపోల నుంచి ఆర్‌టీసీ బస్సులు నడిపారు. తిరునాళ్ళకు భక్తులు పోటెత్తారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కారంపూడి రూరల్ సీఐ జయకృష్ణ నేతృత్వంలో దుర్గి ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-ఈపూరు : సీపీఐ అభివృద్ధి కోసం సమిష్టిగా ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. ముప్పాళ్ళ గ్రామంలో శనివారం రాత్రి సీపీఐ శాఖ సమావేశం ముప్పాళ్ళ గ్రామ శాఖ కార్యదర్శి సూరే అప్పారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రామంలోని సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలపై, సమరశీల పోరాటాలు నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను సామాన్యుని నడ్డివిరిచే విధంగా పేద ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. పేరుకే జగనన్న కాలనీలని ఇళ్ల నిర్మాణాలు కాని కనీస మౌలిక వసతులు జగనన్న కాలనీల్లో కల్పించకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓ పక్క ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇచ్చే డబ్బులు సరిపోక లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి లక్షల రూపాయలు అప్పులు చేశారని, చేసిన అప్పు తీర్చలేక నానా అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. ఇళ్లు ఇస్తున్న ప్రాంతాలేమో ఊరికి దూరంగా ఉండడంతో కరెంట్ సౌకర్యం పూర్తి స్థాయిలో ఉండట్లేదన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించి ఏళ్లు గడుస్తున్నా మౌలిక వసతులు పూర్తి చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఏమాత్రం సరిపోవని పెరిగిన ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలకు అనుగుణంగా కనీసం రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించనదే పోరాటం చేయనిదే రాష్ట్ర ప్రభుత్వానికి జనం సమస్యలు పట్టవని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఊట్ల రామారావు, మండల కార్యదర్శి సూరే బ్రహ్మయ్య, నాయకులు కొప్పరపు మల్లికార్జున, కాంద్రు సుధీర్, ముప్పాళ్ల మల్లేశ్వరావు, బాబు, మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతలలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శౌంరిరెడ్డి నర్సిరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు పూజల రామయ్య, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి మొదట దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శౌంరిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 175 స్థానాల్లో విజయం సాధించి తీరుతుందని తెలిపారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరి మాట్లాడుతూ విశాఖలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌తో లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి దేశం దృష్టిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకర్షించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, యూత్ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, పమ్మి సీతారామిరెడ్డి, విజయారెడ్డి, తిరుపతిరావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ విజయానికి వికలాంగులు కృషి..

విశాలాంధ్ర-వినుకొండ: వైఎస్ఆర్సీపీ దివ్యాంగుల విభాగానికి నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కొమిరెడ్డి శివారెడ్డిని రాష్ట్ర రీజినల్ కో-ఆర్డినేటర్ కడప, తిరుపతి, నెల్లూరు మూడు జిల్లాలకు నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక లాయర్స్ స్ట్రీట్ లోని వెంకిరెడ్డి కార్యాలయంలో శివారెడ్డికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా కొమిరెడ్డి శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని వికలాంగులు అందరూ కూడా రాబోయే ఎన్నికలలో 175 నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తారని తెలిపారు. పార్టీకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి వికలాంగుల సంఘాలు అన్నియు సమాయత్తపరచి రాష్ట్రంలో పటిష్టమైన కార్యాచరణతో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని తెలిపారు. సీఎం వైయస్ జగన్మోహన్ ప్రవేశపెడుతున్న దివ్యాంగుల సంక్షేమ ఫలాలు గ్రామ సచివా లయం, వాలంటీర్ల వ్యవస్థతో సకాలంలో అందుతున్నాయని దీనితో దివ్యాంగుల సోదరీ, సోదరులందరూ ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నట్లు తెలిపారు. దివ్యాం గుల రీజనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన కొమిరెడ్డి శివారెడ్డిని స్థానిక వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది చింతలచెరువు వెంక రెడ్డి, పార్టీ నాయకులు చింత ఆదిరెడ్డి, దాట్ల అంజిరెడ్డి, కొత్త వీరాంజనేయరెడ్డి, పీరా అహ్మద్ ఖాన్, హరిబాబు, దివ్యాంగుల నాయకులు హనుమాన్ నాయక్ తదితరులు అభినందించారు.

ఎన్నికలలో ఓటు అడిగే హక్కు వైసీపీకే..

విశాలాంధ్ర-నరసరావుపేట : మండ లంలోని కోటప్పకొండలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేట రూరల్ మండలం పరిధిలోని గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, ఇన్‌చార్జ్‌లు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఒక్క వైసీపీకే ఉందని, జగనన్న గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేద్దామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నందున వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు వైసీపీకే ఉంటుందని అన్నారు. గడపగడపకు తిరిగే సమయంలో ప్రతి సమస్యను వలంటీర్లు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వారు పొందుతున్న పథకాలను వివరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చేస్తున్న కుతంత్రాలు తిప్పికొట్టాలని అన్నారు. ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, జడ్పీటీసీ చిట్టిబాబు, రొంపిచర్ల మండలం జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, కోటప్పకొండ సర్పంచ్ వెన్నపూస నాగిరెడ్డి, దాసరి శ్రీనివాసరావు, సేతు బాబు, మోహన్‌రావు, పోదిలి ఖాజా, సుభాని, రామయ్య, దుర్గా ప్రసాద్, వడ్డే చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటైన వీధిదీపాలు

విశాలాంధ్ర-యడ్లపాడు : యడ్లపాడు వద్ద 16 నెంబర్ జాతీయ రహదారికి చెందిన సర్వీస్ రోడ్డుపై ఉన్న వీధి దీపాలు దాదాపు 9 నెలల క్రితం ఆరిపోయి 15 రోజుల క్రితం మరమ్మతులకు నోచుకున్నాయి. అయితే సంబంధిత కరెంటు వైర్లపై మట్టి వేసి పూడ్చకుండా పైనే వదిలి వేయడంతో సమస్య మొదలయ్యింది. నాలుగో రోజుకే రోడ్డు ప్రక్కన చెత్త తగలబడి కేబుల్ కూడా అగ్నికి ఆహుతి అయింది. లైట్లు ఆరిపోయాయి. గ్రామంలోని పలువురు చెత్తాచెదారాలు తెచ్చి రోడ్డు పక్కన, కాలువలో పడవేస్తూ తగలబెడుతుండటంతో ప్రతిసారి కరెంటు కేబుల్ కూడా కాలిపోతోంది. మరమ్మతులు నిర్వహించేవారు కూడా చెత్త తగలబెడుతున్నారు. మేము ఏం చేస్తామని అశక్తతను వ్యక్తం చేస్తున్నప్పటికీ, కేబుల్‌పై మట్టి ఎందుకు వేయరు అన్నప్రశ్నకు మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. పైగా ఇంత టెక్నాలజీ పెరిగిన ఈరోజుల్లో చెత్త మంటల నుంచి కరెంటు కేబుల్‌ను దాదాపు దశాబ్దం నుంచి కాపాడుకోలేకపోవటం, ప్రజలను ఇబ్బందులకు గురి చేయటం హాస్యాస్పదంగా, వివాదాస్పదంగా మారింది. లైట్లు లేకపోవడంతో స్పిన్నింగ్ మిల్లులు, ఐటీసీ కంపెనీ వంటి కంపెనీలకు రాత్రి సమయాల్లో డ్యూటీలకు వెళుతున్న మహిళలు, వర్కర్ల బాధలు చెప్పనవి కాదు. సమీపంలోనే వైన్ షాప్ కూడా ఉండటంతో సర్వీస్ రోడ్డు మందుబాబులకు ఉచిత బారుగా మారడం వీరికి శాపంగా మారింది. మహిళలు రాత్రి సమయంలో చీకట్లో భయం భయంగా వెళ్ళవలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు. కాగా రహదారికి చెందిన పలు భద్రతా వాహనాలు నిత్యం పహారా తిరుగుతున్నప్పటికి రోజుల తరబడి వెలగని వీధి దీపాలు వారి దృష్టికి రాకపోవడం ప్రజలకు శాపంగా మారింది. పైగా రెండు రోజుల నుంచి రోడ్డుకి ఇరువైపులా వెలగకపోవటం రహదారి నిర్వాహణ తీరుతెన్నులను స్పష్టం చేస్తోంది. ఇప్పటికైనా తగినంత మట్టిని వేసి పూడ్చి వీధిదీపాలను వెలిగించి సహకరించాలని అధికారులను కాంట్రాక్టర్లను పలువురు కోరుతున్నారు.

జగనన్న కాలనీ ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-నకరికల్లు : మండలంలో సీపీఐ ముఖ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ నకరికల్లు మండ లంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని జగనన్న కాలనీలకు రూ.1.80 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, దాల్వ పండించే రైతులకు ఏప్రిల్ నెల వరకు రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని సమ స్యలు మొత్తాన్ని తక్షణం పరిష్కారం చేయాలని లేనిపక్షాన సీపీఐ ఆధ్వ ర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు కేసానపల్లి నాగేశ్వరరావు, చిన్న పుల్లయ్య, సాంబయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్లలో డాక్టర్ చదలవాడ పూజలు

విశాలాంధ్ర-నరసరావుపేట : ఇస్సపాలెం శ్రీ మహంకాళి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా శనివారం రాత్రి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రభల వద్ద నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపును ప్రారంభించారు. ఈ సంధ్బంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ నియోజకవర్గమంతా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరికి తరలివెళ్లిన జనసైనికులు

విశాలాంధ్ర-వినుకొండ: జనసేన పార్టీ మంగళగిరి పార్టీ కార్యక్రమంలో ఆదివారం కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కాపు సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు చేగొండి హరి రామ జోగయ్య సారథ్యంలో రాష్ట్ర కాపు సంక్షేమ సేన మీటింగ్‌కు వినుకొండ కాపు సంక్షేమ సేన తరఫున భారీగా కాపు సైనికులు వెళుతున్నామని వినుకొండ నియోజకవర్గం కాపు సంక్షేమ సేన అధ్యక్షులు లాయర్ నక్క రమణ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు నక్క రమణ రావు ఉపాధ్యక్షులు నారి శెట్టి మహేష్ కార్యదర్శి యాదవ వెంకటేష్ అడపాల అనిల్ నిశంకరరావు అంకారావు మరియు వినుకొండ మండలం అధ్యక్షుడు రావెళ్ల బ్రహ్మయ్య, నూజెండ్ల మండల అధ్యక్షుడు పసుపులేటి రజిబాబు, శావల్యాపురం మండల అధ్యక్షుడు ఇనుముల కోటేశ్వరరావు, ఈపూరు మండల అధ్యక్షుడు చింతకాయల సీతారామాంజనేయులు, బొల్లాపల్లి మండల అధ్యక్షుడు ముద్రగడ రంగయ్య, రాయల్ శ్రీకాంత్, ఎర్రం శెట్టి అశోక్ మరియు కాపు నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - నకరికల్లు : జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కొత్త లక్ష్మీనారాయణ - లక్ష్మీకాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు సూర్యప్రకాశరావు, కొత్త రాజ్యలక్ష్మి, డాక్టర్ ప్రవల్లిక, కొత్త ప్రశాంత్‌కుమార్‌లు ఈ శిబిరాన్ని నిర్వహించారు. వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో రోగులు హాజరయ్యారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి పెదకాకానిలోని హాస్పటల్‌కు రావాల్సిందిగా వైద్యులు కోరారు.

ఆలయ పున:నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని వేల్పూరు గ్రామంలో 130 సంవత్సరాల క్రితం నిర్మించిన బాలా త్రిపుర సుందరి సమేత నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం జీర్ణో ఉద్ధరణకు చేరుకోవడంతో ఆదివారం ఋత్వికులు మంత్రోచ్ఛారణల నడుమ భూమి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ దంపతులు పాల్గొని హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన భట్టిప్రోలులో జరిగింది. భట్టిప్రోలు ఎస్ఐ. వై.సురేష్ కథనం ప్రకారం భట్టిప్రోలు గ్రామ పంచాయతీ శివారు అద్దేపల్లి గ్రామానికి చెందిన విమల్ రాజ్ (23) ఆదివారం అద్దేపల్లి నుంచి ద్విచక్ర వాహనం పై కూరగాయల మార్కెట్ వైపుకు వస్తుండగా ప్రధాన బస్టాండ్ నుంచి గ్రామంలోకి అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ మార్కెట్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో విమల్ రాజ్ తీవ్ర గాయాలు కాగా స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతిని తండ్రి ఆనందరావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సురేష్ తెలిపారు.

జ్వరాలతో కాగుతున్న పల్లెలు

విశాలాంధ్ర-యడ్లపాడు : వైరల్, ఫ్లూ వంటి జ్వరాలతో మండలంలోని గ్రామాలు కాగుతున్నాయి. ఇంటింటికి జ్వర బాధితులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఎండ తీవ్రత పెరుగుతున్న కొద్దీ జ్వర పీడితులు కూడా పెరుగుతూ ఉండటం విశేషం. గ్రామాల్లోని మెడికల్ షాపుల వద్ద వివిధ ఆర్ఎంపీల వద్ద జ్వర పీడితులు నిత్యం బార్లు కడుతున్నారు. ఒక్కసారే 102, 103 డిగ్రీల జ్వరం వరకు వచ్చి వారం రోజులకు తగ్గుతున్న వారు కొందరైతే, జలుబు దగ్గు వంటి వారితో మగ్గుతున్న వారే ఎక్కువ అని పలువురు చెబుతున్నారు. జ్వరం, జలుబు వారానికి తగ్గినప్పటికీ దగ్గు కొందరికి మూడు నుంచి ఆరు వారాల వరకు ఉంటున్నట్టు బాధితులు వాపోతున్నారు. గొంతు నొప్పి, వికారం, కొందరికి తలనొప్పి, ఒళ్ళు నొప్పులు వంటి బాధలతో వందల సంఖ్యలో సతమతం అవుతున్నారు. ఒకరికి వచ్చిందంటే ఇంటిల్లిపాతికి తిరగబెడుతున్నట్లు చెబుతున్నారు. వైద్యులు మాత్రం యాంటీ బయాటిక్స్ అధికంగా వాడవద్దంటూ సూచనలు చేస్తుండటంతో కొంతలో కొంత మేలని జ్వర పీడితులు వూరట చెందుతున్నారు. టీవీలలో, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న సమాచారాలతో బాధితులు కొంతవరకు ధైర్యంగా ఉంటున్నట్లు వివరిస్తున్నారు. కాగా వయోభేదం లేకుండా అందరికీ జ్వరాలు చుట్ట పెడుతుండటం గమనార్హం. రెక్కాడితే కానీ డొక్కాడని పలువురు జ్వరం టాబ్లెట్ వేసుకొని పనులకు వెళుతుండటం పరిపాటిగా మారింది. ఎన్ని మందులు వాడినా 20 రోజులకు, నెల రోజులకు అదే తగ్గుతుంది లెమ్మని మొండి ధైర్యంతో మరికొందరు ఒకటి రెండు జ్వరం బిళ్ళలతో కాలం వెళ్లదీస్తున్నారు. కొందరు మాత్రం తీవ్ర ఆందోళనకు గురౌతూ మెరుగైన వైద్యం అంటూ పట్టణాలకు పరుగులు పెడున్నారు. ఈ నేపథ్యంలో బాధితులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వవలసి అవసరం ఎంతైనా ఉందని పలువురు చెబుతున్నారు.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.201/2021 ఇన్ ఓ.ఎస్.నెం.62/2016

బిట్వీన్ :
కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి - డి.హెచ్.ఆర్.
వర్సెస్
షేక్ మస్తాన్ వలి - జె.డి.ఆర్.
టు,
షేక్ మస్తాన్ వలి తండ్రి పెద్ద జాన్, ముస్లిం, 48 సంవత్సరములు, వ్యాపారం, హౌస్ నెం : 15-1-837/1-2-3, పోలేరమ్మ గుడి బజారు, నెహ్రూ నగర్, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
పైన తెలిపిన ఇ.పిని డి.హెచ్.ఆర్ మీపై శ్రీ కోర్టు వారు ఇచ్చిన డిక్రీని ఆధారము చేసుకొని షెడ్యూలు ఆస్తిని వేలం వేయించి తనకు రావలసిన బాకీని రాబట్టుకొనుటకు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు U/O 21 రూల్ 66 సి.పి.సి నోటీసు ఆర్డరు వేయగా, డి.హెచ్.ఆర్ ఎన్ని పర్యాయములు భత్త చెల్లించినను నోటీసులు తీసుకొని ఉండలేదు. కావున మీకు వాయిదా నిమిత్తం ది. 29-03-2023కు వాయిదా ఉన్నది. ఆ దినమున ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము జరుపబడును.
వాయిదా ది. 29-03-2023.

చిలమకూరి నాగిరెడ్డి
అందుగుల బాలజోజి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.202/2021 ఇన్ ఓ.ఎస్.నెం.63/2016

బిట్వీన్ :
కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి - డి.హెచ్.ఆర్.
వర్సెస్
షేక్ మస్తాన్ వలి - జె.డి.ఆర్.
టు,
షేక్ మస్తాన్ వలి తండ్రి పెద్ద జాన్, ముస్లిం, 48 సంవత్సరములు, వ్యాపారం, హౌస్ నెం : 15-1-837/1-2-3, పోలేరమ్మ గుడి బజారు, నెహ్రూ నగర్, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
పైన తెలిపిన ఇ.పిని డి.హెచ్.ఆర్ మీపై శ్రీ కోర్టు వారు ఇచ్చిన డిక్రీని ఆధారము చేసుకొని షెడ్యూలు ఆస్తిని వేలం వేయించి తనకు రావలసిన బాకీని రాబట్టుకొనుటకు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు U/O 21 రూల్ 66 సి.పి.సి నోటీసు ఆర్డరు వేయగా, డి.హెచ్.ఆర్ ఎన్ని పర్యాయములు భత్త చెల్లించినను నోటీసులు తీసుకొని ఉండలేదు. కావున మీకు వాయిదా నిమిత్తం ది. 29-03-2023కు వాయిదా ఉన్నది. ఆ దినమున ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము జరుపబడును.
వాయిదా ది. 29-03-2023.

చిలమకూరి నాగిరెడ్డి
అందుగుల బాలజోజి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.134/2021 ఇన్ ఓ.ఎస్.నెం.128/2016

బిట్వీన్ :
తాళ్ల విజయ్ మధుసూదన్‌రెడ్డి - డి.హెచ్.ఆర్.
వర్సెస్
షేక్ మస్తాన్ వలి - జె.డి.ఆర్.
టు,
షేక్ మస్తాన్ వలి తండ్రి పెద్ద జాన్, ముస్లిం, 48 సంవత్సరములు, వ్యాపారం, హౌస్ నెం : 15-1-837/1-2-3, పోలేరమ్మ గుడి బజారు, నెహ్రూ నగర్, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
పైన తెలిపిన ఇ.పిని డి.హెచ్.ఆర్ మీపై శ్రీ కోర్టు వారు ఇచ్చిన డిక్రీని ఆధారము చేసుకొని షెడ్యూలు ఆస్తిని వేలం వేయించి తనకు రావలసిన బాకీని రాబట్టుకొనుటకు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు U/O 21 రూల్ 66 సి.పి.సి నోటీసు ఆర్డరు వేయగా, డి.హెచ్.ఆర్ ఎన్ని పర్యాయములు భత్త చెల్లించినను నోటీసులు తీసుకొని ఉండలేదు. కావున మీకు వాయిదా నిమిత్తం ది. 29-03-2023కు వాయిదా ఉన్నది. ఆ దినమున ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము జరుపబడును.
వాయిదా ది. 29-03-2023.

చిలమకూరి నాగిరెడ్డి
అందుగుల బాలజోజి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.135/2021 ఇన్ ఓ.ఎస్.నెం.133/2016

బిట్వీన్ :
తాళ్ల విజయ్ మధుసూదన్‌రెడ్డి - డి.హెచ్.ఆర్.
వర్సెస్
షేక్ మస్తాన్ వలి - జె.డి.ఆర్.
టు,
షేక్ మస్తాన్ వలి తండ్రి పెద్ద జాన్, ముస్లిం, 48 సంవత్సరములు, వ్యాపారం, హౌస్ నెం : 15-1-837/1-2-3, పోలేరమ్మ గుడి బజారు, నెహ్రూ నగర్, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
పైన తెలిపిన ఇ.పిని డి.హెచ్.ఆర్ మీపై శ్రీ కోర్టు వారు ఇచ్చిన డిక్రీని ఆధారము చేసుకొని షెడ్యూలు ఆస్తిని వేలం వేయించి తనకు రావలసిన బాకీని రాబట్టుకొనుటకు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు U/O 21 రూల్ 66 సి.పి.సి నోటీసు ఆర్డరు వేయగా, డి.హెచ్.ఆర్ ఎన్ని పర్యాయములు భత్త చెల్లించినను నోటీసులు తీసుకొని ఉండలేదు. కావున మీకు వాయిదా నిమిత్తం ది. 29-03-2023కు వాయిదా ఉన్నది. ఆ దినమున ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము జరుపబడును.
వాయిదా ది. 29-03-2023.

చిలమకూరి నాగిరెడ్డి
అందుగుల బాలజోజి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది.

Notice
IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No: 583/2018

Between:
CHALLA VENKATA NARASAMMA - Petitioner
And
CHALLA RAMANJANEYULU & Others - Respondents
To,
R-3:Daggupati Venkateswara Rao, S/o. Venkata Subbaiah,R/o. Door No:3-29-107, Sirigiripadu Village, Veldurthi Mandal, Guntur Dist., Presently Palnadu Dist.,
(Driver of the Lorry Bearing No: AP 07TA-3659)
పై నెంబరు O.P లోని పిటీషనర్ తన భర్త యాక్సిడెంట్‌లో మరణించినందున నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P.లో 3వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 21-03-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:21-03-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
చుక్కపల్లి రమేష్, పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - రేపల్లె : వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాల యంలో జండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ఏకైక నాయకుడు ముఖ్య మంత్రి వైఎస్ జగన్ అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసి, జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని కోరారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ మాజి ఎమ్మెల్యే దేవినేని మల్లిఖార్జున రావు, పట్టణ అధ్యక్షులు గడ్డం రాధ కృష్ణ మూర్తి, చైర్ పర్సన్ కట్టా మంగా, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో అరా చక పాలనను తుద ముట్టించేందుకు జన సేన పార్టీని బలో పేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. పట్టణంలోని సీతారాముల కళ్యాణ మండపంలో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ 10 వ ఆవి ర్భావ సభను సోమవారం మచిలీపట్నంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అవినీతి పాలన రాజ్యమేలుతుందన్నారు. స్వార్ధ రహితంగా రాజకీయాల్లో ప్రజలకు సేవలు అందించాలనే సంకల్పంతో జనసేన పార్టీని స్థాపించిన పవన్ కళ్యాణ్ కు మద్దతు తెలపాలన్నారు. సోమవారం మచిలీపట్నం సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గడ్డం లక్ష్మీ ప్రసన్న పార్టీ పట్టణ అధ్యక్షులు మహేష్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నార్ను

వైసీపీతోనే పేదల సంక్షేమం

విశాలాంధ్ర- పర్చూరు: రాష్ట్రంలో వైసీపీ ప్రభు త్వంతోనే పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని పర్చూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమంచి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కొరకు ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని, లబ్ధిదారు లకు పథకాలు అవినీతి రహితంగా చేరుతున్నాయని తెలిపారు. కార్య క్రమంలో పార్టీనాయకులు కొల్లా సుభాష్, కటారి అప్పారావు, వల్ల భిరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - వేటపాలెం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర మండలంలోని దేశా యిపేట పంచాయతీ పరిధిలోని అనాధ వృద్ధ శరణాలయంలో వృద్ధు లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజున పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మరో30యేళ్ళు ముఖ్యమంత్రిగా సంక్షేమ పరిపాలన అందించాలని మీవంటి పెద్దలు ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. అనాధ వృద్ధ శరణాలయంలో జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. 13 ఏళ్ల ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నేడు ప్రాంతీయ పార్టీల్లో దేశంలోనే అత్యధిక ప్రజాదరణ ఉన్న పార్టీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని జగన్మోహన్ రెడ్డి నిలిపారని వారి నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శరణాలయం కన్వీనర్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు , పార్టీ నాయకులు బండ్ల బాబు, కొలుకులు శ్రీనివాసరావు, బీరక సురేష్, బట్ట శివ, పేరిశెట్ల హరిప్రసాద్, బుద్ది రవి , పన్నెం హరీష్, అంజి రెడ్డి మరియు శరణాలయం పెద్దలు పాల్గొన్నారు.

అద్దంకి : వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం అద్దం కిలో ఘనంగా నిర్వ హించారు. స్థానిక భవానీ సెంటర్ నందు పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య హాజరై దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, వార్డు కౌన్సిలర్‌లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - చీరాల : ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పోలింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం చీరాల ఎన్ఆర్ పీఎం హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలమేరకు ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ పోలింగ్ సమయంలో అనుమానాలు వస్తే వ్రాత పూర్వంగా తెలియజేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో పిఓలు తప్పకుండా ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుండి రూట్ ఆఫీసర్లు సహాయంతో పోలింగ్ సామగ్రిని రిసెప్షన్ కేంద్రానికి తీసుకురావాలని, రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సామాగ్రి పూర్తిగా అప్పగించిన తరువాత మాత్రమే వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి కెలక్ష్మీ శివ జ్యోతి, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు..

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ దిశానిర్దేశం

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో నేడు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల విధు లలో ఉన్న పోలీస్ సిబ్బంది ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. పట్ట భద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆదివారం చీరాల ఎస్.ఆర్.పి.ఎం హైస్కూల్‌లో చీరాల, పర్చూరు నియో జక వర్గాలలో విధులు నిర్వహించే సిబ్బందితో ప్రత్య క్షంగా, అద్దంకి నియోజకవర్గంలో విధులు నిర్వహించే అధికారులతో జూమ్ వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించి ఎన్నికలకు సంబంధించి విధివిధా నాలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం8 గంటల నుండి సా యంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 13 మండలాల్లో జరుగుతాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి తగినంత మంది పోలీస్ సిబ్బంది, అధికారులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి స్ట్రైకింగ్ ఫోర్స్‌కి సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓను అధికారిగా నియమించా రన్నారు. ఇన్స్పెక్టర్ స్థాయి అధికారుల సారధ్యంలో క్యూ.ఆర్.టి టీమ్ లు పనిచేస్తుంటాయన్నారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ కి అడిషనల్ ఎస్పీ, డి.ఎస్.పి స్థాయి అధికారుల సార థ్యంలో పనిచేస్తూ ఉంటాయన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది సంబంధిత రూట్ ఆఫీసర్, క్విక్ రియాక్షన్ టీమ్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారుల ఫోన్ నెంబర్లు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులు గుంపు లుగా చేరనీయకూడ దన్నారు. క్యూలైన్లను సక్రమంగా నిర్వహించడానికి బ్యారక్ గేట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రంలోనికి వెళ్ళరాదన్నారు. తాగునీరు, బాటిల్స్, ఇంకు సీసాలు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, అగ్గిపెట్టెలు, లైటర్స్ అనుమతిలేని వస్తువులను అనుమ తించకూడదన్నారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రంలోకి పంపాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వాహనాల పార్కింగ్ ఉండకుండా చూసుకో వాలన్నారు. పోలింగ్ సామాగ్రికి ఎస్కార్ట్‌గా పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌కు చేరేంతవరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. క్విక్ రియాక్షన్ టీమ్‌లు, స్ట్రైకింగ్ ఫోర్స్ పోలింగ్ జరిగే ప్రాంతాలలో సైరన్ వేసుకుంటూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గస్తీ నిర్వహించాలన్నారు. లాడ్జిలను, హోటల్‌లను తనిఖీ చేయాలన్నారు. చెక్‌పోస్టలలో ప్రతి ఒక్క వాహనాన్ని తరువుగా తనిఖీ చేసి క్యాష్, లిక్కర్ ప్రజలను ప్రలోభా లకు గురిచేసే ఇతర వస్తువులను నియంత్రించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర - బల్లికురవ : నేడు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ పి.మహేష్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటు ఉన్నవాళ్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అన్నారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈయన వెంట సీఐ

రోశయ్య, ఎస్సై వేమన ఉన్నారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి: తహశీల్దార్..

నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తాసిల్దార్ సీతారత్నం తెలిపారు. 1134 మంది ఓటు హక్కు కలిగిన గ్రాడ్యుయేట్స్ 90 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకోవాలని, 32 మంది టీచర్స్ 42వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేవారు ప్రభుత్వం జారీ చేసిన ఓటర్ స్లిప్పుతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలన్నారు.

తెలుగోడి ఆత్మగౌరవాన్ని చాటిన జగన్: కోన

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం : ఢిల్లీ పీఠాన్ని ఢీ కొట్టి తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని ముఖ్య మంత్రి వైఎస్ జగన్ చాటి చెప్పారని ఏపీ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం పిట్టలవానిపాలెం మండల పరిధిలోని భవనంవారిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో కష్టాలు పడి పార్టీని వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి తెచ్చారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి జగన్ సూపరిపాలన చేస్తున్నారని చెప్పారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని వేల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ బాజీ, మాజీ జడ్పీటీసీ నారపరెడ్డి, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహమ్మద్ హుస్సేన్, బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మండే విజయ్ కుమార్, భవనారి పాలెం ఎంపీటీసీ సింధు కోటిరెడ్డి, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

నూతలపాడు వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: మండలం లోని నూతలపాడు ఆశ్రయా వృద్ధా శ్రమంలో ఆదివారం ట్రయిఫెన్స్ ట్రస్ట్ చైర్మన్ బీసీ కుమార్ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి స్వీట్లు, పండ్లు అందించారు. ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జలయక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - కర్లపాలెం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడకలు కర్లపాలెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కర్లపాలెం సెంటర్లో జరిగిన వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ జిల్లా దివ్యాంగుల సంగం అధ్యక్షుడు చల్లా రామయ్య ఆధ్వర్యంలో దివ్యాగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు పటిష్ట పోలీస్ బందోబస్తు

విశాలాంధ్ర-అద్దంకి : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ మహేష్ అన్నారు. ఈనెల 13న సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పోలీస్ శాఖ పరంగా తీసుకోవల్సిన భద్రతా ఏర్పాట్లపై ఆదివారం స్థానిక వాసవీ కళ్యాణ మండపం నందు పోలీస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏఎస్పి మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ బూత్‌లకు బ్యాలెట్ బాక్స్‌లు చేర్చడం,తరువాత వాటిని భద్రపరచడం పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ఏకారణం చేతనైనా రీపోలింగ్ జరిగితే పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎవ్వరినీ అనుమతించమన్నారు.ఓటర్లకు,స్లిప్‌లు, ప్రలోభాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సెల్‌ఫోన్లు, వాటర్ బాటిళ్ళను అనుమతించ మన్నారు. ఎన్నికల సంఘం సూచించిన విధంగా గుర్తింపు పత్రాలు ఉన్న ఓటర్లను మాత్రమే పోలింగ్ బూత్‌ల వద్దకు అనుమతిస్తామన్నారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఓటర్లు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో అద్దంకి సీఐ రోశయ్య, పలువురు ఎసైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణానికి చెందిన గార్లపాటి ప్రసాదరావు, శ్రీమతి లక్ష్మీప్రసన్న దంపతుల కుమారుని వివాహం ఆదివారం సింగరకొండలోని వాసవీ కళ్యాణ మండపంలో జరుగగా వేడుకకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులు పవన్‌కుమార్,గాయత్రీలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే చర్యలు

- అడిషనల్ ఎస్పీ మహేష్

విశాలాంధ్ర - జె.పంగులూరు: ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ మహేష్ తెలిపారు. సోమవారం జరగనున్న శాసనమండలి పట్టభద్రుల ఉపాధ్యాయ ఎన్నికల సందర్భంగా ఆదివారం మధ్యాహ్నాం అడిషనల్ ఎస్పీ మహేష్ మండల కేంద్రమైన పంగులూరులోని పోలింగ్ బూత్లను పరిశీలించారు. పోలింగ్ బూతులు దగ్గర భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. ఓటర్లకు అసౌకర్యం లేకుండా ఓటు హక్కును వినియో గించుకునేందుకు వీలుగా పోలింగ్ బూతులు పరిశీలించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎలాంటి అపోహలకు గురికావద్దని సిబ్బందికి అడిషనల్ ఎస్పీ మహేష్ సూచించారు. ఆయన వెంట పంగులూరు ఎస్సై తిరుపతరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పర్చూరు: శాసన మండలికి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. పర్చూరు నియోజకవర్గంలో 7,582 మంది పట్టభద్రులు, 432 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగంచునున్నారు. పట్టభద్రల కు 8 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యా యులకు 6 పోలింగ్ కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో పర్చూరు మండలంలో పట్టభద్రులు 1,540 మంది, ఉపాధ్యాయులు 79 మంది ఉన్నారు. వీరికి పర్చూరు ప్రాధమికోన్నత పాఠశాల, వీరన్నపాలెం ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కారంచేడు మండలంలో పట్టభద్రులు 896 మంది, ఉపాధ్యాయులు 50 మందికి కారంచేడులో వైఎన్ఓ పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇంకొల్లు మండలంలో పట్టభద్రులు 1,231 మంది, ఉపాధ్యాయులు 102 మందికి ఇంకొల్లులోని ప్రాధమికోన్నత ఉర్దూ పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. చినగంజాం మండలంలో పట్టభద్రులు 1,058 మంది, ఉపాధ్యాయులు 23 మందికి చినగంజాంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. యద్దనపూడి మండలంలో పట్టభద్రులు 759 మంది, ఉపాధ్యాయులు 27 మందికి యద్దనపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. మార్టూరు మండలంలో పట్టభద్రులు 2,098 మంది, ఉపాధ్యాయులు 151 మందికి మార్టూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు ఉంటుందని, ఓటును వేసేందుకు వచ్చేవారు ఓటరు స్లిప్‌తో పాటు ఏదోఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని పోలింగ్ అధికారులు తెలిపారు.

వైజ్ఞానిక సాంస్కృతిక విప్లవమే భౌద్ధ ధర్మం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : సాంఘీక, ఆర్థిక, రాజకీయ, నైతిక, భౌతిక తాత్విక, వైజ్ఞానిక సాంస్కృతిక విప్లవమే భౌద్ధ ధర్మమని ది బుద్దిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. కోటేశ్వరరావు అన్నారు. స్థానిక బౌద్ధ స్థూపం ఆవరణలో ఆదివారం బిఎస్ఐ ప్రధమ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రముఖ న్యాయవాధి, అంబేద్కరిస్టు దారం సాంబశివరావు అధ్యక్షత వహించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ భౌద్ధ ధర్మాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. కులం మతం లేని నూతన మానవీయ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భౌద్ధ ధర్మం యొక్క ఔన్నత్యాన్ని విశిష్టతను కోటేశ్వరరావు విమరించారు అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బాపట్ల జిల్లా నూతన అధ్యక్షులుగా న్యాయవాధి దారం సాంబశివరావు, (రేపల్లె) ప్రధాన కార్యదర్శిగా జి. రాజారావు (బాపట్ల) మరికొంత మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. సర్పంచ్ దారా రవికిరణ్మయి, బిఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్, పల్నాడు జిల్లా అధ్యక్షులు బాబురావు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సమాఖ్య రేపల్లె తాలూకా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దర్శి భాస్కరరావు, రాచాబత్తుని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

వైసీపీ ప్రజా సంక్షేమ పార్టీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజల సంక్షేమ పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరి నాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నిజాంపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపట్నంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే వైసీపీ ఆవిర్భవించిందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో కష్టాలు పడి పార్టీని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి తెచ్చారన్నారు. పాదయాత్రలో ప్రజల నుంచి ఎన్నో కష్టాలను చూసి తెలుసుకొని నేనున్నానంటూ ప్రజలకు భరోసా కల్పించి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలను అమలు చేస్తు సూపరిపాలన చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వరరావు (చంటి), మండల సచివాలయల కన్వీనర్ నాజర్ ఖాన్, బోటు యూనియన్ ప్రెసిడెంట్ కన్నా శీను, ఉప సర్పంచ్ మార్కండేయులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ క్రికెట్ మ్యాచ్‌లో కర్లపాలెం జట్టు విజయం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని బాపట్ల జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు బొద్దుకూరి ధన్‌రాజ్ తెలిపారు. బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం బాపట్ల జర్నలిస్టులు, కర్లపాలెం జర్నలిస్టుల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో కర్లపాలెం జట్టు 12 పరుగుల తేడాతో బాపట్ల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కర్లపాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 57 పరుగులు సాధించగా లక్ష్య చేధనలో బాపట్ల జట్టు 10 ఓవర్లు ముగిసే సమయానికి 45 పరుగులు మాత్రమే చేయగలిగారు. కర్లపాలెం జట్టులో స్టాలిన్,నయిముల్లా, మోజెస్,చంటి, శ్యాం, శివ, బిజిలి ప్రతిభ కనపరచగా బాపట్ల జట్టులో దాసు, గోపి, కరీం,రాజు, రాము,భరత్, సాగర్‌లు ప్రతిభ చూపారు. విజేత కర్లపాలెం జట్టుకు అసోసియేషన్ అధ్యక్షుడు ధన్‌రాజ్ ట్రోపిని అందజేశారు. రాబోవు రోజుల్లో జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

అగ్ని బాధిత కుటుంబానికి సాయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఇటీవల రేపల్లె మండలంలోని పేటేరూ గ్రామం ఎస్టీ కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో దేవరకొండ లంకేశ్వరరావుకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది.దీంతో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం నిరాశ్రయులుగా ఉండడంతో ఆదివారం గిరిజన ఐక్యవేదిక ఏపీ, టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బసవ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గిరిజన ఐక్యవేదిక నాయకులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటుగా కృష్ణాజిల్లా ఎరుకుల సేన సేవా సంఘం నాయకులు కూడా బాధిత కుటుంబానికి రూ.5000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు బొడ్డు సుబ్బారావు, సజ్జ పద్మావతి, కృష్ణాజిల్లా నాయకులు కుంభ అయ్యప్ప, దేవరకొండ వెంకటేశ్వరరావు, కట్టా రవి, వెంకటేశ్వరరావు, గిరిజన ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైసీపీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కోనా రఘు పతి బుల్లెట్ ర్యాలీ నిర్వహించి పార్టీ అభి మానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆదివారం పట్టణ ప్రాంతంలోని వైయస్ఆర్ విగ్రహాలుకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వైసిపి నాయకులు బుల్లెట్ ర్యాలీ నిర్వహించి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలను గుర్తు తెచ్చుకోవాలని కోన రఘుపతి నాయకులకు సూచించారు. అనంతరం పార్టీ జెండాను అవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యువత సాంకేతిక రంగంలో శిక్షణ పొందాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : యువత సాంకేతిక రంగంలో లో శిక్షణ పొందాలని పర్చూర్ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు మండలంలోని అనంతవరం గ్రామంలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సాంకేతిక రంగంలో శిక్షణ పొందినందువల్ల ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు .అనంతరం గ్రామంలో కొల్లా వీరవసంతరావు దశదిన ఖర్మకు హాజరయి కుమారుడు రమణ కుటుంబసభ్యులను పరామర్శించారు .ఇటీవల చనిపోయిన కొల్లా అనసూర్యమ్మ కుటుంబ సభ్యులను అనంతవరం లక్ష్మీనారాయణ , మాలే శారమ్మ , దాసరి సంపూరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యం తో చికిత్స పొందుతున్న మండవ చంద్రంకు ధైర్యం చెప్పి వైద్యం గురించి కొన్ని జాగ్రత్తలు సూచించారు.అనారోగ్యంతో బాధపడుతున్న మండవ బాల మహేశ్వరి , హరిదాసుల కిష్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుదే తారకరామారావు, కొల్లా సాంబయ్య, వంశీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పెడవల్లి వెంకటేశ్వర్లు, మండవ నరేంద్ర పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు గాదె అభినందనలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి, గాదె మధుసూదన రెడ్డి తమ వర్గీయులతో కలసి వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ప్రాంతీయ పార్టీని స్థాపించి రాజకీయ శక్తులను ఎదుర్కొని పోరాడడం సామాన్యమైన విషయం కాదు అని మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి పేర్కొన్నారు.మడమ తిప్పని నాయకుడిగా తండ్రికి మించిన సంక్షేమ పథకాల అమలు చేయగల సత్తా చాటిన ఘనత ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గాదె మధుసూదన రెడ్డి మాట్లాడుతూ తమ జీవితాంతం జగన్‌తోనే పయనం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వై సి పి అభిమానులు అల్లం గోపి కృష్ణ, జిట్ట శ్రీనివాసరావు పాల్గొన్నారు.